పతంగులను ఎగరేద్దాం
-పక్షులను తిరగనిద్దాం
-మండల ప్రజలకు ఎస్ఐ మహేస్ సూచన

సిర్గాపూర్, జనవరి 4, ప్రభాతవార్త: సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని పతంగులను (గాలిపటాలను) ఎగురేసుకోవడంతో పాటు పక్షులను హాయిగా తిరగ నించేందుకు హానికరమైన గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలను వినియోగించ కుండా ఉండాల్సిన అవసరం ఉందని, చైనా మాంజాను వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సిర్గాపూర్ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేదించినట్లు గుర్తు చేశారు. చైనా మాంజాను నిల్వ చేసినా, విక్రయించినా, రవాణా చేసి నా, వినియోగించిలా సెక్షన్5, 15 ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద చర్యలు తప్పవన్నారు. చైనా మాంజాను ఎవరైనా వినియోగిస్తే, అమ్మితే, రవాణా చేస్తే 100కు లేదా పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని ఎస్ మహేష్ మండల ప్రజలకు హెచ్చరించారు.

గ్రామ సుభిక్షానికి మాయికోడ్‌లలో హోమాలు

మనూర్, జనవరి 4, ప్రభాతవార్త: గ్రామ సుభిక్షాన్ని కోరుతూ మండల పరిధిలోని మాయికోడ్‌లో ప్రతి మాసం మొదటి ఆదివారం గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గ్రామంలోని ఆలయంలో గ్రామా నికి చెందిన అశోక్‌రావు పటేల్ కుటుంబ సభ్యులు హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు అశోక్‌రావు పటేల్ కుటుం బసభ్యుల సహకారంతో తీర్థప్రసా దాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద చిత్ర పటానికి అశోక్‌రావు పాటిల్ కుటుంబ సభ్యులు పూలమాలలు వేశారు.

మాయికోడ్‌లో వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కోర్పోలు శివారులో ఇసుక నిల్వల సీజ్

కోర్పోలు శివారులో ఇసుక నిల్వలను సీజ్ చేసిన దృశ్యం

చౌటకూరు, జనవరి 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోర్పోలు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచి ఇసుకను ఆదివారం రెవిన్యూ అదికారులు సీజ్ చేశారు. గ్రామ శివారులోని మంజీర నది నుంచి ట్రాక్టర్‌ల ద్వార ఇసుకను తీసుకువచ్చి నది ఒడ్డున డంప్ చేసినట్ల గ్రామ సర్పంచ్ బచ్చుగూడెం సునీత ప్రవీణ్‌రెడ్డి తహసీల్దార్ నామాల కిష్టయ్యకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన తహసీల్దార్ తన సిబ్బందిని సంఘటన స్థలానికి పంపి అక్రమంగా నిల్వ ఉన్న 100 ట్రాక్టర్‌ల ఇసుకను సీజ్ చేయించారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కిష్టయ్య హెచ్చరించారు. రెండు, మూడు రోజుల్లో సీజ్ చేసిన ఇసుకను వేలం వేస్తామని తహసీల్దార్ కిష్టయ్య పేర్కొన్నారు.

ఎన్నికల ముందే వేడెక్కిన సమీకరణాలు
గుమ్మడిదల నూతన మున్సిపాలిటీలో 22 వార్డుల రిజర్వేషన్‌పై రాజకీయ పార్టీల దృష్టి

గుమ్మడిదల ,జనవరి 4, ప్రభాతవార్త : నూతనంగా మున్సిపాలిటీగా అవతరించిన గుమ్మడిదల మున్సి పాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు రాజ కీయంగా ఆసక్తికరంగా మారుతున్నాయి. గుమ్మడి దల, బొంతపల్లి, దోమడుగు, వీరన్నగూడెం, అన్నా రం గ్రామాలను కలుపుకొని ఏర్పాటైన ఈ మున్సి పాలిటీలో మొత్తం 22 వార్డులు ఏర్పాటు చేయగా, తాజాగా వెలువడిన ఓటర్ల గణాంకాలు రిజర్వేషన్ రాజకీయాలను మరింత కీలకంగా మార్చాయి. మున్సిపాలిటీ పరిధిలో మహిళా ఓటర్లు - 11, 878 మంది పురుష ఓటర్లు - 11,998 మంది మొత్తం ఓటర్లు - 23,876 మంది ఈ గణాంకాల ఆధారంగా అమలయ్యే రిజర్వేషన్ విధానం రాజ కీయ పార్టీల వ్యూహాలను పూర్తిగా ప్రభావితం చేయ నుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రిజర్వేషన్ నేపథ్యంలో మారుతున్న రాజకీయ లెక్క లు తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్ మొత్తం రిజర్వేషన్ 50 మించకూడదు మహిళలకు కనీసం 50 రిజర్వేషన్ రొటేషన్ విధానం తప్పని సరి ఈ నిబంధనలతో గుమ్మడిదల మున్సి పాలిటీలో సగానికి పైగా వార్డులు మహిళలకు లేదా రిజర్వ్ కేటగిరీలకు వెళ్లే అవకాశం ఉండటంతో రాజ కీయ పార్టీల్లో అంతర్గత చర్చలు జోరుగా సాగుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ దృష్టికోణం:

గుమ్మడిదల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సామాజిక సమీకరణలు, మహిళా శక్తిపై ఎక్కువగా దృష్టి పెట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబు తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బిసి జనాభా ఉన్న ప్రాంతా ల్లో కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉందన్న నమ్మకం ఉంది. మహిళలకు 50 రిజర్వేషన్ ఉండటంతో మహిళా నేతలను ముందు కు తెచ్చే వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం .కొత్త మున్సిపాలిటీ కావడంతో స్థానికులకు అవ కాశం" నినాదంతో యువ నాయకత్వాన్ని ప్రోత్స హించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. ముఖ్యంగా గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, పరిధిలో కాంగ్రెస్‌కు అనుకూలంగా రిజర్వేషన్ వస్తే పార్టీకి బలంగా మారుతుందన్న అంచనాలున్నాయి.

బిఆర్ఎస్ పార్టీ వ్యూహం: మాజీ పాలక పార్టీ అయిన బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) గుమ్మడిదల మున్సిపాలిటీని ప్రతిష్మాత్మకంగా తీసుకుంటోంది. గతంలో గ్రామ పంచాయతీల్లో పనిచేసిన నాయ కులను మళ్లీ రంగంలోకి దించే ప్రయత్నాలు జరుగు తున్నాయి. రిజర్వేషన్ రోటేషన్‌లో గతంలో అవ కాశం రాని వార్డులపై బిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి పెట్టింది. మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, మహిళా కార్యకర్తలను రాజ కీయంగా సిద్ధం చేయాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. బొంతపల్లి, వీరన్నగూడెం, అన్నారం ప్రాంతాల్లో బిఆర్ఎస్‌కు సంస్థాగత బలం ఉండ టంతో అక్కడ రిజర్వేషన్ ఎలా వస్తుందన్నదానిపై పార్టీ ఆశలు పెట్టుకుంది.

బిజెపీ పార్టీ ప్రయత్నాలు: బిజెపి ఈ మున్సిపాలిటీని విస్తరణ అవకాశంగా చూస్తోంది. ఓపెన్ మహిళా జనరల్ వార్డులపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తోంది. పట్టణ సమస్యలు, అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాల అంశాలను ముందుకు తెచ్చే వ్యూహం సిద్ధం చేస్తోంది. కొత్త ముఖాలకు అవకాశం

ఇవ్వడం ద్వారా యువతను ఆకర్షించాలనే ఆలోచనలో ఉంది. అయితే రిజర్వేషన్ ఎక్కువగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు వెళ్తే బిజెపికి సవాలుగా మారుతుందని రాజకీయ వర్గాల అంచనా.

మహిళా రిజర్వేషన్ - కీలక మలుపు:

మొత్తం ఓటర్లలో మహిళల సంఖ్య దాదాపు సమానంగా ఉండటంతో 22 వార్డుల్లో సుమారు 11 వార్డులు మహిళలకు రిజర్వ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో మహిళా నాయకత్వం, కుటుంబ రాజకీయాలుస్థానిక మహిళా సంఘాల పాత్ర ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి.

మొత్తంగా గుమ్మడిదల నూతన మున్సిపాలిటీలో 22 వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ సామాజిక న్యాయం, మహిళా ప్రాతినిధ్యం, రాజకీయ వ్యూహాల మేళవింపుగా మారనుంది. అధికారిక రిజర్వేషన్ నోటిఫికేషన్ విడుదలకు ముందే పార్టీల మధ్య సమీకరణలు వేడెక్కడం ఈ ఎన్నికలు ఎంత ప్రాధాన్యమైనవో స్పష్టం చేస్తోంది. అన్ని పార్టీల నాయకులు ముందస్తుగా మీటింగులు సమీకరణాలు ఏర్పాటు చేస్తూ యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్టు మున్సిపాలిటీ ఎన్నికలకు సన్నద్ధమైనట్లు వినికిడి అధికార నాయకులకు ప్రతిపక్ష నాయకులకు మధ్య బీకర పోరు ఉన్నట్టు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రేన్ల గూడెంలో అనుమతి లేని మట్టి తవ్వకాలు

హత్నూర జనవరి 4, ప్రభాత వార్త: హత్నూర మండలం ఎల్లమ్మ గూడెం గ్రామపంచాయతీ రేన్ల గూడెం గ్రామం పరిస్థితి లో నుండి అనుమతి లేకుండా అక్రమంగా రాత్రిపూట మట్టిని తరలిస్తున్నారని స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయదారుల నుండి మట్టి నీ కొనుగోలు చేసి ఇటుక బట్టుల అవసరాల మీరకు తరలిస్తున్నారని వారు ఆరోపించారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మట్టి తరలించడానికి తీసిన తవ్వకాలు

ధ్వంసమైన కడపల్-సిర్గాపూర్ రోడ్డు

ధ్వంసం అయిన కడపల్-సిర్గాపూర్ రోడ్డు దృశ్యం

సిర్గాపూర్, జనవరి 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని కడపల్ గ్రామం నుంచి మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటంగా మారందని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రమైన సిర్గాపూర్ నుంచి కిలో మీటరు దూరంలోని రోడ్డుపై గల కల్వర్టు మధ్యలో రంధ్రాలు ఏర్పడటంతో ఆటుగా వాహనాలపై ప్రయాణం చేసేందుకు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేయాల్సి దుస్థితి దాపురించిందని వాహన చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు వద్ద తరచూ వాహనాలో బోల్లా పడి వాహన చోదకులు గాయాలకు గురవుతున్నారు. తరచూ ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ప్రజలు సబంధిత అధికారులకు సూచిస్తున్నారు.

మార్చి నాటికి చెరువు నిర్మాణం పూర్తిచేస్తాం
-ఇరిగేషన్ డిఈ విజయ్ భాస్కర్

కంగ్టి, జనవరి 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుక్కల్ తీర్థ్ శివారులో 11 కోట్ల 41 లోలతో నిర్మాణం పనులు కొనసాగుతున్న చెరువును, కట్ట నిర్మాణాన్ని మార్చి మాసంలో లోగా పూర్తి చేస్తామని ఇరిటేషన్ డిఈ భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం చెరువు కట్ట నిర్మాణం పనులను డిఈ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ భాస్కర్ మాట్లాడుతూ కెనాల నిర్మాణానికి ప్రతి రైతు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాన్ను వేసవి కాలం ప్రారంభానికి ముందే నీటిని కెనాల్ ద్వార సరఫరా చేస్తామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న చెరువు ద్వార 300 ఎకరాల వరకు పట సాగుకు సాగునీరు అందిస్తామన్నారు. సుక్కల్ తీర్థ్, గాజుల్‌పాడ్, రాసోల్ గ్రామ రైతులకు పంటల సాగుకు సాగునీటిని అందిస్తామన్నారు. కొత్తగా నిర్మిస్తున్న చెరువుకు 2 తూములు ఉంటాయని, రైట్ కెనాల్ ద్వార 180 ఎకరాలకు, లెఫ్ట్ కెనాల ద్వార 120 ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్నారు. చెరువు సామర్థ్యం 16 ఎంసిలని, చెరువు నిర్మాణంతో పరిసర గ్రామాల్లో భూగర్భజలాల పెరుగుతాయన్నారు.

చెరువు కట్ట నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డిఇ విజయ్ భాస్కర్

కందకం రోడ్డు పనులను ప్రారంభించిన టిజిఐఐసి చైర్మన్

సదాశివపేట,జనవరి 4 (ప్రభాతవార్త): సదాశివపేట పట్టణంలో కందకం రోడ్డులో సెంటర్ లైటింగ్, డివైడర్, రోడ్డు పనులకు 5 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 2014 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయలతో కందకం రోడ్డు పనులను ప్రారంభించి దాదాపు 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో కందకం రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టకుండా నిలిపి వేసిందని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిలిపివేసిన కందకం రోడ్డు పనులను 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి చేకూర్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి

కందకం రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నిర్మలా జగ్గారెడ్డి

సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, రాయిపాడు రమేష్, వాజిద్, మాజీ బీసీ కార్పొరేషన డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, నాయకులు కోడూరి శరత్, మామిడి రాజు, బిట్ల ప్రేమ్ ,షెజ్జీ, సాబేర్, వసీం దాదా, లడ్డు, లాజర్, మనీ, నితి, నరేష్, విజయ్, భరత్, దిలీప్, తాహెర్, యూనుస్, ఆర్ అండ్ బి అధికారులు ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎన్నిక

గుమ్మడిదల, జనవరి 4, ప్రభాతవార్త : సంగారెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లాల నుండి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వారణాసిలో నేటి నుండి ఈ నెల 11వ తేదీ వరకు వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సీనియర్ వాలీబాల్ పోటీలు వారణాసిలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు జాతీయ సీనియర్ వాలీబాల్ పోటీలను దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రారంభించడం దేశవ్యాప్తంగా వాలీబాల్ క్రీడాకారులకు గర్వకారణమని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ పోటీలు దేశంలోని ఉత్తమ క్రీడాకారులతో అత్యంత ఉత్సాహభరితంగా జరగనున్నాయని తెలిపారు. ఈ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. పురుషుల విభాగం నుంచి ప్రభు, మహిళల విభాగం నుంచి హారిక, సుమలత జాతీయ స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయిత్య పరంజ్యోతి, ఆర్. వెంకటేశ్వర్లు, పాల సాయిరాం, కార్యదర్శులు కే. రవీందర్, ఏ. కృష్ణ, కే. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎన్నికైన క్రీడాకారుల దృశ్యం

కోడిపాకలో అనుమతులులేని ఫామ్ హౌస్, రిసార్ట్ లు
చోద్యం చూస్తున్న అధికారులు

హత్నూర ,జనవరి 4, ప్రభాతవార్త : హత్నూర మండలం కుడిపాక గ్రామపంచాయతీ పరిధిలో అనుమతిలేని అక్రమ నిర్మాణాలు ఉన్న ప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు హైద రాబాద్ నగరానికి సమీపంలో ఉండటంతో ఈ గ్రామపంచాయతీ పరిధిలోని వ్యవసాయ భూము లను స్థానికేతరులు కొనుగోలు చేసి వాటిలో నిర్మా ణాలు చేపడుతున్నారు. ఫామ్ హౌస్‌లు, రిసార్ట్ ల నిర్మాణాలు చేసుకుంటూ తన పని తాము చేసు కుంటున్నప్పటికీ, గ్రామపంచాయతీకి సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకు కొత్త రిసార్టులు ఫామ్ హౌస్‌లు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు .ఈ గ్రామం పరిధిలో భూదాన్ భూములు కూడా ఉండటంతో, వీటిని కూడా కొం దరు కొనుగోలు చేసి వాటిలో అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారని. ఇది బహిరంగ రహస్యం అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో అక్రమ నిర్మాణాలు బయటికి రావడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మల్లేశంను వివరణ కోరగా గ్రామపంచాయతీ పరిధిలో చాలా ఫామ్ హౌస్‌లు ఉన్నాయని కానీ కొన్ని మాత్రమే గ్రామపంచాయతీ లో నమోదు అయ్యాయని మిగతావి కాలేదని వాటికి సంబంధించిన వివరాలు తెలుసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

వెనుజులపై అమెరికన్ దాడిని ఖండించండి
సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య

పటాన్ చెరు,జనవరి 4, ప్రభాతవార్త : అమెరికన్ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా కోశాధికారి కె రాజయ్య అన్నారు. వెనుజు పై అమెరికన్ దాడిని నిరసిస్తూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో శ్రామిక్ భవన్ నుంచి జాతీయ రహదారి వరకు నిరసనర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వెనిజులపై దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలని ఆయన విజ్ఞప్తిచేశారు, ఒక దేశ పై అమెరికా పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు, టెర్రరిస్టుల కంటే భయంకరంగా అమెరికన్ సైన్యం విరుచుకుపడిందన్నారు. ఒక దేశ అధ్యక్షుడు భవనంపై రాత్రిపూట దాడి చేసి, ప్రజల ప్రాణాలు తీసి అధ్యక్షుని అతని భార్యని కిడ్నాప్ చేయడం ఏమిటని, అమెరికాకు ఎవరు హక్కు

ఇంధన నిక్షేపాల కోసమే దాడి

ఇచ్చారని ప్రశ్నించారు. అమెరికా చేస్తున్న అరాచకాన్ని ప్రపంచదేశాలు తీవ్రంగా ఖండించాలని, అమెరికన్ సామ్రాజవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిం చాలన్నారు, గత అనేక సంవత్సరాల నుంచి వెను జుల దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని, తమ చెప్పు చేతిలో ఉంచుకోవాలని అమెరికా కోరుకున్న దన్నారు.

ప్రపంచంలోనే వెనుజులలో ప్రత్యా మ్నాయ ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న దేశ మని, అది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నా రని ఆరోపించారు. వెనిజులలో ఇంధన నిక్షేపాలు గణనీయంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఇంధనంపైన పెత్తనం కోసమే అమెరికన్ దాడి చేసిందని చెప్పారు. ఇప్పటివరకు వెనుజుల అధ్యక్షుడిభార్య ఎక్కడ ఉందో కూడా ప్రకటన చేయ లేదని, వెంటనే మీడియాకు చూపించాలని, వెనిజుల నుంచి అమెరికన్ సైన్యం వెంటనే వెనుకకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అమెరికన్ దానిని భారత దేశ ప్రజలు, సంఘాలు, పార్టీలు ఖండిం చాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, సాయన్న, నరసింహారెడ్డి, నరసింహులు, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో నిరసనర్యాలీ

మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటాలి
కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయండి
మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

పటాన్ చెరు, జనవరి 4, ప్రభాతవార్త : త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డిలు సూచించారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలోని బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎంపీ, ఎమ్మెల్సీలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగరవేయాలన్నారు.

సన్మానిస్తున్న ఎంపి రఘునందన్ రావు

కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం అమలు చేసే సంక్షేమ పథకాలను బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం అండగా ఉంటామన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల పాత్ర శూన్యమన్నారు. ఈ బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రవీందర్, రాజేశ్వర్ దేశ్ పాండే, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ, రఘురాంలతో రామకోటి రామరాజు

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో ..
రామకృష్ణ, రఘురాంలకు చోటు
-కరాటే పోటీలో 30 నిమిషాలలో 600 కిక్స్ రికార్డు నమోదు

గజ్వేల్ టౌన్, జనవరి 4 (ప్రభాతవార్త): హైద్రాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీలలో గజ్వేల్ పట్టణానికి చెందిన రామకృష్ణ, రఘురాంలు లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. 30 నిమిషాలలో 600 కిక్ ఛాలెంజ్‌లో పాల్గొని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌ను బద్దలు కొట్టి బంగారు పతకాలు, రికార్డ్ పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తండ్రి భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ తమ కుమారులు గతకొన్ని సంవత్సరాల నుండి కరాటేలో చేస్తున్న కఠోర దీక్ష వల్లనే సాధ్యమైందన్నారు. ఇంతటి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతో అవసరమని అన్నారు. ఈ విజయానికి కారణమైన కరాటే మాస్టర్ దూలం కృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

అసెంబ్లీకి వెళ్లండి లేదా రాజీనామా చేయండి
-కెసిఆర్ ఫాంహౌస్ ఎదుట రెడ్ కార్పెట్‌పై పూలు చల్లి ధర్నా

మర్కుక్, జనవరి 4 (ప్రభాతవార్త): అసెంబ్లీకివెళ్లి గజ్వేల్ ప్రజలసమస్యలపై మాట్లాడకపోతే కెసిఆర్ ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీశ్రేణులు ఎర్రవల్లిలోని కెసిఆర్‌ఫాంహౌస్ ఎదుట ఆదివారం రెడ్‌కార్పెట్‌పై పూలుచల్లి ధర్నా చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీకీ పోవా, గజ్వేల్ ప్రజలవి ఓట్లు కావా అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిలు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కెసిఆర్ అసెంబ్లీ సమా వేశాలకు ఒక్క రోజు మాత్రమే హాజరై నియోజక వర్గానికి సంబంధించిన కీలకసమస్యలను ప్రస్తావిం చకుండానే వెళ్లిపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజలు ఇచ్చిన పదవికి న్యాయం చేయకుండా నియోజకవర్గ అభివృద్ధిని విస్మరిస్తున్నారని విమర్శించారు. అసెం బ్లీకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడకపోతే ఎమ్మె ల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్‌కు గజ్వేల్ నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులు ఈ ధర్నాను చేపట్టగా కెసిఆర్ బయటకు రాకపోవడంతో సుమారు 40 నిమిషాల పాటు ధర్నా కొనసాగింది. ధర్నా విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి నరసింహులు, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డిలు పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని ధర్నా విరమించాలని కోరగా వినకపోవడంతో కా

లూయిస్ బ్రెయిలీ జయంతిలో దత్తాత్రేయ, కొత్తకాపు అరుణ

లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు

పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, జనవరి 4 ప్రభాతవార్త: అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ అంధుల వసతిగృహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులకు లిపిని తయారుచేసిన లూయిస్ బ్రెయిలీ, వారికి అక్షర ప్రధాతగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాకేష్‌భవాని, శ్రీశైలం, కొల్లి నాగేశ్వర్‌రావు, వీరరాఘవులు, ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ విజేతను అభినందించిన మహేశ్వర్‌రెడ్డి



రెజ్లింగ్ క్రీడాకారున్ని అభినందిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, జనవరి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లికి చెందిన గణేష్ కుమారుడు భరత్‌కుమార్ 2025 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 74 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అతనిని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జె.ఎం.ఆర్.మాట్లాడుతూ భరత్ అంతర్జాతీయ క్రీడారంగాల్లో ప్రతిభకనబర్చి కంటోన్మెంట్‌కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

గాయిత్రినగర్ కాలనీగా అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న వేముల కృష్ణారావు

యూసుఫ్‌గూడ, జనవరి 4, ప్రభాతవార్త : కాలనీలో సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేయటం జరుగుతుందని గాయిత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు అన్నారు. ఆదివారం కాలనీలోని సీనియర్ సిటిజన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కాలనీ వాసులతో పాటు సీనియర్ సిటిజన్ ఫోరం, గాయిత్రినగర్ ఉత్సవ కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు. కాలనీలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై సమీక్షించటంతోపాటు రాబోయే రోజుల్లో కాలనీలో చేపట్టే పనులపై చర్చించుకున్నారు. ఇప్పటికే 60 ఫీట్ల రోడ్డులో పనులు మొదలయ్యాయని గాయిత్రినగర్ నుంచి మాదాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అనుసంధానం గురించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి చర్చించుకున్నారు. కాలనీలో కోట్లాది రూపాయల వ్యయంతో స్థానిక శాసనసభ్యులు మాదవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ సహాయ సహకారాలతో అనేక పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా గాయిత్రినగర్ కాలనీని తీర్చిదిద్దుకోవటం జరుగుతుందని అధ్యక్షులు కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ చైర్మన్ లక్ష్మణ్ గుప్తా, వైస్ చైర్మన్ కాశినాథ చారి, కోశాధికారి లతా జితేందర్, జాయింట్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్ గుప్తాతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా రామజన్మభూమి పుస్తకంపై చర్చ



చర్చలో పాల్గొన్న జస్టిస్ పి.నవీన్‌రావు, శ్రీధర్ పోతరాజు తదితరులు

నాంపల్లి, జనవరి 4 ప్రభాతవార్త : మెగాసిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో కేస్ ఫర్ ర్యామ్ పుస్తక సహరచయిత, భారత సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీధర్ పోతరాజు పుస్తకంపై పరస్పర చర్చ, చట్టపరమైన ప్రసంగం కార్యక్రమం జరిగింది. కేస్ ఫర్ రామ్ కేవలం ఒక న్యాయపోరాటం మాత్రమే కాదు, అది మన సత్యం, ధర్మం, భారతీయ సనాతనధర్మాన్ని కాపాడే గౌరవమని, శతాబ్దాల విశ్వాసాన్ని, చరిత్ర సాక్ష్యాలను న్యాయబద్ధతతో ధైర్యంగా ప్రపంచానికి చాటిచెప్పింది. ఈపుస్తకం, చరిత్ర తరతరాల యువతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. చింతల శ్రీనివాస్ ప్రార్థనాగీతంతో ప్రారంభమైన న్యాయవాది డి.జగదీశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, సుప్రీంకోర్టు న్యాయవాది, పుస్తక సహ రచయిత శ్రీధర్ పోతరాజు, గౌరవ అతిథులుగా జాతీయ పసుపుబోర్డు కార్యదర్శి, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ ఎన్.భవానీశ్రీ, కస్టమ్స్, జిఎస్‌టి అదనపు కమిషనర్ విడిఎస్ఎస్.నాగార్జున్ గాంధీ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా పుస్తక సహ రచయిత శ్రీధర్ పోతరాజు కేస్ ఫర్ రామ్ రచనా నేపథ్యాన్ని వివరించారు.

పాలసీదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం విశేషం

చిక్కడపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త) : ప్రసిద్ధ భారతీయ ముఖ్య జీవిత బీమా సలహాదారు కౌటికే విఠల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త మానేపల్లి మురళీకృష్ణ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. కాన్సర్ ఆసుపత్రి వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానేపల్లి మురళీకృష్ణ అతి సమీప బంధువు ప్రియా గోల్డ్ ఆయిల్ యజమాని బుక్క శ్రీనివాస్, న్యాయవాది మడిపల్లి రవి, విఠల్ సతీమణి కావ్య, కుమారుడు ఆదిత్య, ఆవోపా హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మడుపల్లి రవిగుప్తా, విఠల్ మిత్రులు ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తూ, విఠల్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. కౌటికే విఠల్ మాట్లాడుతూ నా విలువైన పాలసీదారులు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.అని తెలిపారు.

"మీ సమస్య-మా బాధ్యత"కు విశేష స్పందన

నార్సింగి, జనవరి 4 ప్రభాతవార్త : నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నాంపూర్ డివిజన్ చింతచెట్టు సర్కిల్‌లో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన "మీ సమస్య-మా బాధ్యత" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్దఎత్తున చుట్టు పక్కల కాలనీలకు చెందిన ప్రజానికి ఇక్కడికి వచ్చి తాము ఎదుర్కొంటున్న సమస్యలను బిఆర్ఎస్ నాయకుల ముందు ఏకరువు పెట్టుకున్నారు. మా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని కాలనీల ప్రజలు కోరారు. దోమల బెడద తీవ్రంగా ఉందని, సాయంత్రం అయ్యిందంటే చాలు వేలాది దోమలు మా ఇళ్లపై గుంపులు గుంపులుగా దాడి చేస్తున్నాయని, మాట్లాడుతుంటే నోటిలోకి వెళ్తున్నాయని, తరుచూ మా కుటుంబంలో ఎవరో ఒకరు ఈ దోమల కాటు వలన విష జ్వరాలపాలవుతున్నామని నెక్నాంపూర్ డివిజన్ ప్రజలు పేర్కొన్నారు. అలాగే ఆనందహోమ్స్‌కు సంబంధించిన భారీ వాహనాలు రేయింబవళ్లు తేడా లేకుండా తిరుగుతుండడం వల్ల రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని, దుమ్ముధూళి విపరీతంగా పెరుగుతుందని స్థానికులు తెలిపారు. ఇక వీధి కుక్కల బాధ వర్ణనాతీతంగా ఉందని, నిత్యం ఎవరో ఒకరిని కరుస్తూనే ఉన్నాయని బాధిత ప్రజలు వాపోయారు. రోడ్ల పక్కన మెడ్‌ప్లస్ పేరుతో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ, గుర్తింపు లేని వైద్యుల, టెక్నీషియన్లతో పరీక్షలు చేసి బిపి, షుగర్ రోగాలున్నాయని ప్రజలలో ఆందోళన పెంచుతున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులన్నింటిని బిఆర్ఎస్ నాయకులు స్వీకరించారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకే మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున వచ్చి వారి ఇబ్బందులు మా దృష్టికి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. మా దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను అధికారులకు తెలిపి, వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్‌రాజ్, నరేందర్, అందె లక్ష్మణ్‌రావ్, శ్రీకాంత్, కిరణ్, జైరామ్, శ్రీధర్, ఆరిఫ్, సుమనళిని, దేవిప్రియ, వెంకట్‌రాం, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

"మీ సమస్య-మా బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

సీతాఫల్‌మండి డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న ఆదం సంతోష్‌కుమార్

సమస్యల పరిష్కారమే లక్ష్యం : అదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్, జనవరి ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి, చిలకలగూడ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో సంబంధిత అధికారులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించి, సత్వర పరిష్కారానికి స్పష్టమైన సూచనలుచేశారు. ప్రజల ఇబ్బందులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరితేనే పాలనపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ, ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉండి, పార్టీ విధానాలను విస్తృతంగా తీసుకెళ్లాలని అదం సంతోష్ కుమార్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ బలం అని, అదే ఎన్నికల్లో విజయం సాధించడానికి పునాది అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, జలందర్ రెడ్డి, జగ్గు, జాహేంగీర్, షకీల్ ఖాన్, వాహిద్దుద్దీన్, సురేష్ లాల్, అమర్‌నాథ్, చక్రం, శిల్పా, కన్హనా, బబ్లు, అనిల్, గంట రాజు సాగర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్

చిక్కడపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త) : జవహర్ నగర్ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ఆదివారం త్యాగరాయ గానసభలోని కళా సంగీత నాట్య వేదిక మిని ఆడిటోరియం లో సంఘం సభ్యులు సమక్షంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ పాల్గొని క్యాలండర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, జవహర్‌నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్,సంఘం సభ్యులు సనపూరి వెంకటేష్,పాపయ్య,కోట నిరంజన్,అలె భిక్షపతి,అనిల్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల నృత్య సంగీత అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, జనవరి 4(ప్రభాతవార్త): సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నృత్య సంగీత గురువులకు ప్రతిభా పురస్కారాలతోపాటు బాల నృత్య సంగీత పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త వీరభోగ వసంతరాయుడు మాట్లాడుతూ... పురస్కారాలు నృత్య గురువులకు మరింత ఉత్సాహంగా, ప్రోత్సాహకంగా ఉంటుందని చెప్పారు. మన సాంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టడానికి నృత్య గురువులు చేస్తున్న కృషిని మరువలేము అన్నారు. నేటి సమాజంలో ఆడపిల్ల అనే అంశంపై ప్రదర్శించిన నాటకం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ వ్యవస్థాపకురాలు ఉపదృష్ట అరుణ అశోక్, నృత్య సంగీత గురువులు, విష్ణుప్రియ రోజా, రేవతి, ప్రసన్న, రూప శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నుమా చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

ఫలక్‌నుమా చౌరస్తాలో సిపిఎం నిరసన

చాంద్రాయణగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త : వెనిజులాపై అమెరికా దాడిని నిరసిస్తూ సీపీఎం హైదారాబాద్ సౌత్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ఫలక్‌నుమా చౌరస్తాలో ఆ దేశ అధ్యక్షులు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్ మాట్లాడుతూ వెనిజులాలో అధికార మార్పు కోసం మధురో ప్రభుత్వాన్ని అస్థిర పరచటానికి అమెరికా ప్రయత్నిస్తుందన్నారు. అమెరికా చేసిన ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. వెనిజులా అధ్యక్షులు మధురోను, అతని సతీమణిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద దేశం అమెరికా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రపంచ శాంతికి దారి తీస్తుందన్నారు. ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని అమెరికాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు లక్ష్మమ్మ, ఎ.కృష్ణ, శ్రీను, స్వామి, సోమన్న, వీరన్న, గౌస్, యాదయ్య , కుమార్, అంజనేయులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం

చిక్కడపల్లి, జనవరి 4(ప్రభాతవార్త): కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే మహా క్రీడోత్సవంలో యువతీ యువకులకు గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదివారం డివిజన్‌లోని జగదాంబ హాస్పిటల్ చౌరస్తాలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో పాల్గొనేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎ.పావని వినయ్‌కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. క్రికెట్, ,కబ్బడి,వాలీబాల్,ఖో ఖో,రన్నింగ్ క్రీడల్లో ఆసక్తి ఉన్న వారు పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను అనుసరించాలని, ఇందుకు 16 సంవత్సరాలు నిండిన పిల్లలు, మహిళలు,పురుషులు అర్హులు అని వివరించారు. ఉచిత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి కోరారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి ప్రముఖుల నగదు బహుమతి, ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్,డివిజన్ బిజెపి నాయకులు శ్రీకాంత్ రాజు, సత్తిరెడ్డి,ప్రకాష్ యాదవ్,మహమూద్, శ్రీనివాస్, ఆనంద్‌రావు, నీరజ్, సంపత్ యాదవ్, శేషీకుమార్, శ్రీమతి అరుణ పాల్గొన్నారు.

రజక సంఘం చార్‌మహల్ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు

చార్మినార్, జనవరి 4 ప్రభాతవార్త : పాతబస్తీ చార్‌మహల్ రజక సంఘం నూతన చైర్మన్‌గా డి.నర్సింగ్‌రావు నియమితులయ్యారు. సీటీ కళాశాల సమీపంలోని శ్రీతాటి మైసమ్మ దేవాలయంలో ఆదివారం చార్‌మహల్ రజక సంఘం ఎన్నికలు గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం చైర్మన్ ఎం.నర్సింహ్మ ఆధ్వర్యంలో జరిగా యి.సమావేశంలో సభ్యులు కలిసి చార్‌మహల్ రజక సంఘం అధ్యక్షులుగా డి.నర్సింగ్‌రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా నియమితులైన నర్సింగ్‌రావు మాట్లాడుతూ చార్‌మహల్ రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చార్‌మహల్ రజక సంఘం సభ్యులు, ప్రతినిధులు కలిసి నర్సింగ్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం, చార్‌హల్ రజక సంఘం ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

చార్‌మహల్ రజక సంఘం నూతన కార్యవర్గం

నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

శాస్త్ర సాంకేతికంగా ముందుకు సాగితేనే

దేశాభివృద్ధి : ఎంపి ఈటల రాజేందర్

చిక్కడపల్లి, జనవరి 4(ప్రభాతవార్త) : తెలంగాణ మనుఫ్యాక్చరర్స్, డీలర్స్, రిపేర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరై డైరీని ఆవిష్కరించి ప్రసంగించారు. టెక్నాలజీ పేరుగుతున్నపప్పుడు కొన్ని వ్యవస్థలను నమ్ముకుని సంప్రదాయంగా బ్రతుకుతున్నా దారి వృత్తి దెబ్బతుంటున్నాయి, ఉపాది కోల్పోతున్నారని తెలిపారు. టెక్నాలజీ అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సంఘం సభ్యులు సంఘటితంగా ముందుకు సాగితే సమ్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. అదే విధంగా ఆన్లైన్లో ద్వారా లీగల్ మెట్రాలజీ డైరెక్టర్ ఆశుతోష్ అగర్వాల్ డైరీని ఆవిష్కరించి పలు సూచనలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రబ్బానీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి ఏవీ ప్రసాద్, పాధ్యక్షుడు ఎస్. గిరిధర్ రావు, కోశాధికారి తోట నరేశ్,సంయుక్త కార్యదర్శి అజిత్ గుప్తా, సంయుక్త కోశాధికారి మహమ్మద్ అహ్మద్ ఆలీ, పీఆర్ ఓ జనార్దన్ గుప్తా, ఈసీ మెంబర్స్ రాఘవ, ఆంధ్రప్రదేశ్ అస్సోయేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అప్పరావు, సాంబశివరావు తదితరలు పాల్గొన్నారు.

అచ్యుతకాలనీలో మద్యం దుకాణం పెట్టవద్దు

మద్యం దుకాణం పెట్టవద్దని ఆందోళన చేస్తున్న స్థానికులు

జూబ్లీహిల్స్, జనవరి 4, ప్రభాతవార్త : బంజారాహిల్స్‌లోని అచ్యుత కాలనీలో మద్యం దుకాణం పెట్టవద్దంటూ స్థానికులు ఆదివారం పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. జహీరానగర్ కూడలిలో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని అచ్యుత కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటుచేయడానికి దుకాణదారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే కాలనీలో మద్యం దుకాణం పెట్టడాన్ని జహీరానగర్, గౌరిశంకర్‌కాలనీ, అచ్యుత కాలనీ వాసులంతా వ్యతిరేకించారు. స్థానికులు పెద్దఎత్తున జహీరానగర్ కూడలికి చేరుకొని ఆందోళనకు దిగారు. రోడ్డుపై ప్లకార్డులు పట్టుకొని దాదాపు గంటకుపైగా ఆందోళ నిర్వహించారు. దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. మద్యం దుకాణాన్ని ఇక్కడి నుంచి తొలగించాలని వారంతా డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో వీరంతా ఇక్కడ ఆందోళన చేపట్టారు. అధికారులు వెంటనే ఈ విషయంపై నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు.

బాలల వికాసానికి సాహిత్యం దోహదం

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి

స్వానీ అక్షరస్వరాలును ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి తదితరులు

రవీంద్రభారతి, జనవరి 4 ప్రభాతవార్త : బాలల వికాసానికి సాహిత్యం, బాల సాహిత్య పుస్తకాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఎంవివిటి ఆసీస్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆసీస్ సాహిత్య సమాజసేవా ట్రస్టు సాహితీ వీణా కుసుమాల సమూహ 3వ వార్షికోత్సవ సంబరాలను పురస్కరించుకొని వైభవంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్.బాలాచారి, సాధనాల స్వామినాయుడు, రాధశ్రీ, గంటా మనోహర్‌రెడ్డి ఆశిష్, రామకృష్ణ చంద్రమౌళి, దీపక్, అంజనీకుమారి, కాంతికృష్ణ, భవాని కృష్ణమూర్తి, అక్షరయాన్, పివిఎం.పవన్, కార్తీక్, రామలక్ష్మి తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి, కవయిత్రి సత్యవీణ రచించిన బాలసాహిత్యం స్వానీ అక్షరస్వరాలు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బాలల కోసం ఇటువంటి బాలసాహిత్య పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరముందని, మంచి పుస్తకాన్ని తీసుకొచ్చిన రచయిత్రి సత్యవీణను ఎంతగా అభినందించారు. బాలల సాహిత్యం మరింత పురోభివృద్ధి చెందించాలని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు.

వంశీ స్వర్ణోత్సవ ప్రచురణ పూర్ణిమ నవలపై సమీక్ష

చిక్కడపల్లి జనవరి 4(ప్రభాతవార్త) : వంశీసుధా రామరాజు విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో ప్రముఖరచయిత్రి తురగా(మోచర్ల) జయశ్యామల రచన వంశీ స్వర్ణోత్సవ 28 వ ప్రచురణ పూర్ణిమ నవలపై సమీక్ష ఏడవ తేదీన చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో వంశీ సంస్థల వ్యవస్థాపకులు, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో జరుగనుంది. ప్రముఖపాత్రికేయులు జి.వల్లీశ్వర్ అధ్యక్షతన జరిగే ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.గోపి హాజరై ప్రసంగిస్తారు. ప్రధాన వక్తలుగా సాహితి సామ్రాజ్ఞి అత్తలూరి విజయలక్ష్మి, జెవి పబ్లికేషన్స్ అధినేత్రి జ్యోతి వలబోజు, వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొంటారు.

సందస్ ఖేల్ మహోత్సవ్ నమోదు కార్యక్రమం ప్రారంభం

జూబ్లీహిల్స్, జనవరి 4, ప్రభాతవార్త : ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26 పోటీలకు సంబంధించి ఆదివారం ఫిల్మ్‌నగర్‌లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. బీజేపీ డివిజన్ ఇంఛార్జి గుంటి ఆనంద్‌సాగర్, మంజలి నర్సింహారావుల ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్ గౌతం నగర్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యక్రమంలో ఫిల్మ్‌నగర్ 18 బస్తీల యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రికెట్, ఖో ఖో, 100 మీటర్ల పరుగు, వాలీబాల్, కబడ్డీ పోటీలు ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్

అభివృద్ధితోనే ఎన్నికలకు బిజెపి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండె ప్రసాద్

ఆమనగల్లు, జనవరి4, ప్రభాతవార్త: గత పాలనలో బిజెపి పాలకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన పనులతో బిజెపి పార్టీ రానున్న మునిపాలిటీ ఎన్నికల్లో ఆత్మవిశ్వాసంతో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి సభ్యులు కండె హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సహకారం లేకున్నా ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీలోని 15 వార్డులు ప్రజా భీష్టం మేరకు ఎంతో అభివృద్ధి చేశామని, అదేవిశ్వాసంతో తిరిగి గెలుపు సాధించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా ప్రతి కార్యకర్త నేటినుండే అందుకు సంసిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆది వారం పట్టణంలోని మానసగార్డెన్‌లో మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కండె హరిప్రసాద్

నిర్వహించారు. సమావేశానికి కండె హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అవలంబించవలసిన విషయాలపై చర్చించి పార్టీ శ్రేణులకు అవగాహన పెంపొందించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమనగల్లు అభివృద్ధికి చూపిన వివక్షను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని తెలిపారు. ప్రభుత్వ సహకారం లేకున్నా ఐదేళ్ల కాలంలో బిజెపి పాలకవర్గం 15 వార్డులలో చేపట్టిన అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని సూచిం చారు. వచ్చే ఎన్నికలను లబ్ధి పొందేందుకు రెండు పార్టీలు కపట ప్రేమలను ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తు న్నాయని ఆరోపించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ దక్కించు కునేందుకు ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం పోరాడు తుందని చెప్పారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చిక్కాల లక్ష్మణ్, గోరటి నరసింహ, నాయకులు నేనావత్ రాంపాల్ నాయక్, భీమనపల్లి దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, దుడ్డు కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, తల్లోజు విజయకృష్ణ, మొక్తాల వెంకటయ్య, ఎర్రవోలు రాజు, మహేష్, గాజుల మల్లయ్య, దుసకంటి యాదయ్య, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, దేరంగుల రాజశేఖర్, రేవల్లి రాజు, బ్రహ్మం, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిలిటిన్ స్టిక్ పేలి జింక మృతి

ఆమనగల్లు, జనవరి4, ప్రభాతవార్త: (కడ్తాల) అడవిపందుల కొరకు ఏర్పాటు చేసిన జెలిటిన్ స్టిక్ పేలి జింక మృతి చెందిన సంఘటన ఒకటి ఆమనగల్లు ఫారెస్టు ఆఫీసు పరిధిలో ఒకటి చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం ముద్విన్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని చరికొండ గ్రామపంచాయతీ బోయినగుట్ట తండా వంకర రాయి అడవుల్లో గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందుల కోసం జిలిటిన్ స్టిక్కులు అమర్చారు. అయితే ప్రమాదవశాత్తు జింక తినబోయి ఉంటుం దని సమీప ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తు న్నారు. వెంటనే గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలుపడంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకుని ఘటన

చనిపోయిన జింకకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న కడ్తాల పశువైద్యాధికారి

ను పరిశీలించారు. జింక మృతదేహాన్ని కడ్తాల పశువైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహిం చారు. కాగా జింక మృతికి కారణమైన వారిని గుర్తించేందుకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉస్సేన్ తెలిపారు.

ఆన్‌లైన్ గేమ్స్‌పట్ల అప్రమత్తంగా ఉండండి

అమ్మాయిలు తమ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి

గుటచ్,బ్యాడ్‌టచ్ పై అవగాహన, ఒటిపి

విద్యార్థులతో షీ టిమ్స్ బృందం అవగాహన సదస్సు

మొయినాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : మొయినాబాద్ మున్సిపలిటిలోని పెద్దమంగళారంలోని మైనార్టి పాఠశాలలో షీటీమ్ అవగాహనసదస్సు ఏర్పాటుచేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎలాంటి జాగ్రతలు పాటించాలో వివరించారు. చేవెళ్లలో షీ టీమ్స్ బృందం తెలంగాణ మైనా రిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ఆండ్ కాలేజీ విద్యార్థులకు టీచర్‌లకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. షీ టీమ్స్ ఇంఛార్జి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ అమ్మాయిలు తమ వ్యక్తిగత వివరాలు ఎక్కడా కూడ షేర్ చేయకూడదని, ఏదైనా ఎమర్జెన్సీలో డమల్ 100 లేదా 112కి సైబర్ నేరాల గురించి 1930కి సమాచారం ఇవ్వాలని తెలిపారు, బాల్యవివాహాలు లేదా చిన్న పిల్లలకి ఏదైనా ఇబ్బంది చైల్డ్ హెల్ప్‌నంబర్ 1098కి తెలియజేయాలి, ఈవిఈ టెస్టింగ్‌కి సైబాబాద్ వాట్స్‌ఆప్ నంబర్ 8712663673కి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలియజేశారు. సోషల్ మీడియా ఓటిపి ఫ్రాడ్స్ ఆన్‌లైన్ గేమ్స్‌పట్ల తగు జాగ్రతలు వహించాలన్నారు, ముం

దుగా విద్యార్థులుగా మీరు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని అప్పుడే మనం మనకు మనం రక్షించు కోవచ్చాన్నారు. అంతే కాకుండా చిన్నపిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురుంచి క్లుప్తంగా వివరించారు. బ్యాడ్‌టచ్‌లాంటివి ఎవరైనా చేస్తే వెంటనే మీరు మీ తల్లిదండ్రులకు తెలియ జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల షీ టీమ్ ఇంఛార్జి శ్యామ్ సుందర్, సిబ్బంది జ్యోతి వైద్యనాథ్, తెలంగాణ మైనారిటిస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ఆండ్ కాలేజి ప్రిన్సిపల్ రజిని దీప, ఉపాధ్యాయులు విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ఆటల పోటీల పోస్టర్‌ని విడుదల చేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు

సంక్రాంతి ఆటల పోటీల పోస్టర్ ఆవిష్కరణ

కీసర, జనవరి4, ప్రభాతవార్త: అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆటల పోటీల పోస్టర్‌ను ఆదివారం మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలు, పెద్దలు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి షేక్, ఉపాధ్యక్షులు పరశురాం, నాయకులు రమణ, నాగరాజు, శ్యాం ప్రసాద్, శ్రావణి, ఉష. నాగమణి, అనిత, లక్ష్మి, ప్రసన్న, లత, నాగలక్ష్మి, సమీనా, సహనాజ్ బేగం, టీనా, నిర్మల, రాధిక, పద్మ, భాగ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

ఆమనగల్లు, జనవరి4, ప్రభాతవార్త: గ్రామాలలో ఎదురవుతున్న ప్రజాసమస్యల పరిష్కారం కొరకు ఒక నుండి ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కుసుమ మాధురి తెలిపారు. ప్రజలకు ఎదురువుతున్న సమస్యల ను ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు. ఆదివారం ఎంపిడిఓ పత్రికాప్రకటన విడుదల చేశారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు ఆయా శాఖలకు సత్వరమే పంపించి సమస్య పరి ష్కారానికి చొరవ చూపుతామన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు ఏర్పాటు అయినందున సమస్యల పరిష్కారానికి మరింత దోహదపడుతాయన్నారు. స్థానిక సమస్యలను పంచాయతీ కార్యదర్శి, జిల్లా స్థాయి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కుసుమ మాధురి తెలిపారు.

నేడు సర్పంచులకు సన్మానం.....

మండల పరిధిలోని పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులకు సోమవారం మండల పరిషత్ సమావేశపు హాలులో సన్మాన కార్యక్రమం ఏర్పా టు చేసినట్లు ఎంపిడిఓ కుసుమ మాధురి తెలి పారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వశాఖల పరిచయంతోపాటు గ్రామాల అభివృద్ధిలో సర్పం చుల పాత్ర గురించి ప్రత్యేకంగా వారికి అవ గాహన కలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సన్మాన కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఇంటర్ విద్యార్థులు

ఆమనగల్లు, జనవరి 4, ప్రభాత వార్త:

మూడు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంబరపడ్డారు. ఆదివారం పట్టణంలోని కె ఆర్ డి ఆర్ కళాశాల ఆవరణలో 1995-97 నాటి ఇంటర్ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కసిరెడ్డి దుర్గారెడ్డి కళాశాల వ్యవస్థాపక చైర్మన్, ప్రస్తుత కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథి హాజరైనారు. ఈయనతోపాటు నాడు విద్యబోధించిన గురువులను ఆహ్వానించి శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రస్తుత స్థిరపడిన వివరాలు పంచుకుని నాటి విద్యా విధానాలను ఒకరినొకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థుల రాకతో కళాశాల ఆవరణం సందడిగా మారి పండగ వాతావరణాన్ని తలపించింది. పెద్ద

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

ఎత్తున పూర్వ విద్యార్థులు హాజరు అయ్యి ఒకరినొకరు పలకరించుకుంటూ గడిపారు. చాలామంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడం ఆనందంగా ఉందని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. పూర్వ విద్యార్థులు గజ్జ చరమందరాజు, చెరుకు శివకుమార్, ముద్ద నూరి సుధాకర్, మాసూమ్, వెల్దండ. శ్రీనివాస్, సంతోష్ కుమార్, కాడిగ చంద్రకుమార్, జి శ్రీనివాసులు, అశోక్ గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిస్కారానికి నిరంతరం కృషి

-టియూడబ్ల్యుజే 143 అధ్యక్షులు చంద్రశేఖర్

కొడంగల్, జనవరి 4, ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని టియూడబ్ల్యుజే 143 కొడంగల్ నియోజకవర్గ నూతన అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణ శివారులో ఓ ప్రైవేట్ ఫాం హౌస్‌లో కో కన్వీనర్ ప్రహ్లాదచారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీయూడబ్ల్యుజే 143యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో కొడంగల్ తాలూకా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలి పారు. రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ సారథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఆశీస్సులతో సహచర జర్నలిస్టులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారు ప్రధానంగా ఎదురుకుంటున్న అక్రిడేషన్, ఇళ్ళ స్థలాలు, హెల్త్‌కార్డుల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కొడంగల్ తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకకున్నారు, ఈ సమా వేశంలో యూనియన్ జిల్లా కో కన్వీనర్ ప్రహ్లాద చారి, గౌరవ అధ్యక్షులు మల్కయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, కోషాధికారి అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులు పుట్క అనంతయ్య, కార్యదర్శి అయూబ్, సహాయ కార్యదర్శి భీంశప్ప, టీఈఎంజేయూ నూతన అధ్యక్షులు హన్మంతు, ప్రధాన కార్యదర్శి గోకుల్‌సింగ్, కోషాధికారి వీరు, ఉపాధ్యక్షులు రాజప్ప, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి దాసరి రమేష్, రమేష్‌నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టిఈఎంజేయూ కొడంగల్ తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక :

రాష్ట్ర టిఇఎంజెయు అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా టీయూడబ్ల్యుజే 143 కో కన్వీనర్ ప్రహ్లాదచారి, గౌరవ అధ్యక్షులు మల్కయ్యగౌడ్ అధ్వర్యంలో టిఇఎంజెయు కొడంగల్ తాలూకా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా హన్మంతు(ఏబీఎన్)ప్రధాన కార్యదర్శిగా గోకుల్‌సింగ్ ఎన్టీవీ), కోషాధికారిగా వీరు, ఉపాధ్యక్షులుగా రాజప్ప, కార్యదర్శిగా అశోక్, సహాయ కార్యదర్శిగా రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బల్లులపల్లి తండా సేవలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి..

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం

తలకొండపల్లి, జనవరి4, ప్రభాత వార్త:

తలకొండపల్లి మండలం బస్సులపల్లి తండాలో సొంతంగా నిర్మించే దేవాలయలకోసం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేశారు. ఆదివారం తండాలో నిర్మించే సేవలాల్ మహరాజ్, హనుమాన్, తుల్జభవాని, లింగబసవేశ్వరస్వామి గుడిలకు వర్ల గడప ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణానికి తనవంతు 8 లక్షలరూపాయలు ఆర్థిక సహాయం చేస్తానన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాకుండా మనకు ఆధ్యాత్మికంగా సంపద సృష్టిస్తుందని, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి బింబాలనీ ఆయన కొనియాడారు. దేవాలయాలు నిర్మాణంతో మన భవిషత్ తరాలకు అందించే ప్రయత్నం ఎంతో గొప్ప శుభ పరిణామమని ఆయన చెప్పారు. ఆలయాల ఆభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాత్లవత్ విజయ దాసు నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, ఆలియాకమిటీ చైర్మెన్ దాసు నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్, లక్ష్మన్, వస్య, యాదగిరి, రమేష్, బాలకృష్ణ, ట్రసరర్ రవినాయక్, బాలు, రాజేష్, బాధ్య, దేవ్యా తదితరులు ఉన్నారు.

ఎఎంసి నాగేశ్వరరావుకు వాకర్స్ సభ్యుల సన్మానం

ఎఎంసీ నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న వాకర్స్‌అసోసియేషన్ సభ్యులు

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ సహాయ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బొమ్మ నాగేశ్వర్‌ను వాకర్స్ అసోసియేషన్, షటిల్స్ సభ్యులు సన్మానించారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్‌లో ఆదివారం స్థానికుడైన నాగేశ్వర్‌రావును వాకర్స్ అసోసియేషన్, షటిల్స్ క్రీడాసభ్యులు కలిసి శాలువా కప్పి సన్మానించారు. పంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాగేశ్వర్‌రావు వివిధ స్థాయిలో పంచాయతీరాజ్, మున్సిపల్ విభాగాల్లో సేవలు అందించి ఘట్‌కేసర్ సర్కిల్ సహాయ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్, కడప ఈశ్వర్, మంగు శ్రీనివాస్‌రావు, అంకం సురేశ్‌యాదవ్, చుక్కల రవిశంకర్, రాంమోహన్, హిమబిందు నవీన్, సార మురళీగౌడ్, లక్ష్మీహరినాథ్, సార రాజు, పల్లె విజయ్‌గౌడ్, అక్తర్, కిరణ్, బాల, శంకర్, బాల్‌రాజ్, విజయ్‌కుమార్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య

వెనిజులపై అమెరికా దురాక్రమణను అపండి

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య

కొడంగల్, జనవరి 4, ప్రభాతవార్త: వెనిజులపై అమెరికా దురాక్రమణను ఆపాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ అధ్యర్యంలో ఆదివారం దుద్యాల మండల కేంద్రంలో వెనిజులలోని వివిధ ప్రదేశాలపై అమెరికా బాంబు దాడి చేయడం ద్వారా చేపట్టిన దురాక్రమణ చర్యను సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వెనిజుల అధికార మార్పు తీసుకురావడానికి మరో ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి గత కొన్ని వారాలుగా అమెరికా వెనిజుల చుట్టూ తన సైనిక, నావిక దళాలను సమీకరించి దురాక్రమణకకు పాల్పడుతుందని అన్నారు. అమెరికా దురాక్రమణలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక తీర్మానాన్ని అమోదించాలన్నారు. వెనిజుల తన దురాక్రమణన్ని వెంటనే అపడానికి అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే. మల్లయ్య, వెంకట్యయ్య, అంజయ్య, నర్సిములు, కిషన్‌నాయక్, టీ. రాములు, వెంకటయ్య, రాజు, మైసప్ప తదితరులు పాల్గొన్నారు.

వెనిజులపై అమెరికా దురాక్రమణను వెంటనే నిలిపివేయాలి

కీసర, జనవరి4, ప్రభాతవార్త: వెనిజులాపై అమెరికా దురాక్రమణను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో దమ్మాయిగూడ రాజీవ్‌గృహకల్ప కాలనీ నుండి డబుల్ బెడ్‌రూం ఇండ్ల వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బంగారు నర్సింగ్‌రావు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం వెనిజులాపై దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత కొన్ని వారాలుగా అమెరికా వెనిజులాపై చుట్టూ తన సైనిక. నావికా దళాలను మోహరిస్తూ బలవంతంగా ప్రభుత్వాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. 2025 డిసెంబరు మొదటి వారంలో అమెరికా ప్రకటించిన జాతీయ భద్రతా వ్యూహం వాస్తవ ముఖచిత్రం ఇదేనని పేర్కొన్నారు. పశ్చమార్ధ గోళంలో అమెరికా సైన్యాన్ని మోహరించడం, మొత్తం ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో బహిరంగంగా ప్రకటించడం ద్వారా ట్రంప్ జేమ్స్ మన్రో సిద్దాంతాన్ని అనుసరిస్తున్నారని స్పష్టం అవుతుందన్నారు. కరేబియన్ జిల్లాల్లో మోహరించిన సైన్యాన్ని ఉపసంహరించు కోవాలనీ, వెనిజులాపై అమెరికా చేపడుతున్న దురాక్రమణ దాడులను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లాటిన్ అమెరికాను శాంతి జోన్‌గా ప్రకటించాలని, సార్వభౌమ దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోకూడదని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాద ముదురో తన భార్యను అమెరికా సైన్యం ఆధీనంలోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ముదురో దంపతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలన్నారు. వెనిజులాపై దురాక్రమణను వెంటనే నిలిపివేసేలా అమెరికాపై అంతర్జాతీయంగా ఒత్తిడిని పెంచాలని సిఐటియు సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతకింది అశోక్, ప్రభాకర్, కుమార్, రాజేష్, భాస్కర్, అనురాధ, స్వరూప, లక్ష్మీ, సంపావతీ, పవిత్ర, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల క్రమబద్ధీకరణ చేయించాలని వినతి

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్, గాంధీనగర్ కాలనీల ఇళ్లను క్రమబద్ధీకరణ చేయించేందుకు ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతూ ఆదివారం ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బాలాజీనగర్, గాంధీనగర్‌లో పేదప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొని ఎన్నో సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారని, ప్రభుత్వానికి ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తున్నారని, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈవిషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఇళ్ల క్రమబద్ధీకరణ చేయించేందుకు చొరవ చూపాలనివారు వజ్రేశ్‌యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈకార్య క్రమంలో మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్

డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ తదితరులు

కుతాడి రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, నాయకులు సోమసాని వెంకటేశ్, గోరంటి రవీందర్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బాలుర బాల్ బ్యాట్మెంటన్ సెలక్షన్స్

చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త : చేవెళ్ల మండల పరిధిలోని నాన్చేరి గ్రామ రెవెన్యూ గల్లా ఖానాపూర్ గేట్ సమీపంలోని బాల్ బ్యాట్మెంటన్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డిజిల్లా బాలుర బాల్ బ్యాట్మెంటన్ సెలక్షన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా... ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య గౌడ్, మల్కాజ్గిరి జనరల్ సెక్రెటరీ సాయినాథ్ గౌడ్, రవీందర్ గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ.. క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి. మంచి నాలెడ్జి కల్లా క్రీడాలలో ఒకటి బాల్ బ్యాట్మెంటన్ మైండ్ పవర్ తో ఆడాల్సిన గేమ్ అని అన్నారు. ఈ సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన ఇరుజట్లను ఈనెల 10, 11 తారీఖులలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ గ్రామంలో నిర్వహించబడే రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో పాల్గొనబోతున్నాయి. ఈ కార్యక్రమంలోని సర్పంచ్ అశోక్ మాజీ ఉపసర్పంచ్ మధు, అశోక్ నరేందర్ మహేందర్ రాజలింగం మల్లేష్ శ్రీనివాస్ గౌడ్ చంద్రయ్య, ఏం బాలాజీ రావు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాట్మెంటన్ సెలక్షన్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు

అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం సర్పంచ్ బోయిని ఆంజిలయ్య

కుల్కచర్ల, జనవరి 4 , ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ బోయిని ఆంజిలయ్య, ఉప సర్పంచ్ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామానికి అనుబంధమైన జచరాం తండాలో త్రాగు నీటి సమస్య ఉండంతో స్థానాక గ్రామ నాయకులతో కలిసి బోరు వేయించారు. ఈ సందర్భంగా తాండ వాసుల కళ నేరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. సర

కార్పోరేటర్‌కు వినతి పత్రం అందచేస్తున్న కురుమ సంఘం నాయకులు

భవన నిర్మాణానికి సై అన్న కార్పోరేటర్

కార్పోరేటర్ పుష్పనగేష్‌కు కురమ సంఘం వినతి

రామచంద్రాపురం, జనవరి4, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మందుముల శ్రీనివాస్‌నగర్ కాలనీలో కొలువున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం కురుమ సంఘం బాధ్యులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హాజరై కురుమ సంఘం బాధ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కురుమ సంఘం భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవనం నిర్మాణానికి సహకారం అందించాలని సంఘం బాధ్యులు కార్పోరేటర్ పుష్పనగేష్‌కు వినతి పత్రం అందించారు. సంఘం భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని, కోటిరూపాయల వ్యయంతో నిర్మించే భవన నిర్మాణానికి చేయుత అందిస్తానని కార్పోరేటర్ హామిచేశారు. సంక్రాంతి పండగ అనంతరం మొదటి దశగా ఒక ఫ్లోర్ నిర్మాణానికి శ్రీకారం చుడతానని, మొదటి ఫ్లోర్ పూర్తయిన వెంటనే రెండవ ఫ్లోర్ పనులకు శ్రీకారం చుట్టి భవనాన్ని అందంగా నిర్మిస్తానని కార్పోరేటర్ పుష్పనగేష్ హామి చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

జహీరాబాద్, జనవరి4, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌బక్కివెంకటయ్య, కమిషన్‌సభ్యులు ఈనెల 6న కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామాన్ని సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు సజ్జాపూర్ గ్రామానికి చేరుకుని బ్యాగరి రాములుకు నష్టపరిహారం అందిస్తారన్నారు. 11గంటలకు జహీరాబాద్ మండల పరిధిలోని రంజోల్ గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శిస్తారని కలెక్టర్ వివరించారు.

మున్సిపల్ ఎన్నికల ముసాయిదాను సవరించాలి

–మున్సి పల్ కమిషనర్‌కు సిపిఐ నాయకుల వినతి

జహీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: మున్సి పల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎన్నికల ముసాయిదాలు, ఓటర్ లిస్ట్ తప్పుల తడుకగా మారిందని సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ ఆరోపించారు. ఆదివారంమున్సి పల్‌కమిషనర్‌కు సిపిఐ నాయకులు వినతిపత్రంఅందచేశారు. ఈసందర్భంగాజలాలుద్దీన్ మాట్లాడుతూ ఎన్నికల ముసాయిదానుమార్చాల్సి నఅవసరం ఉందన్నారు. జహీరాబాద్ పట్టణంలోని 37వ వార్డులో మున్సి పల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ లిస్టులో తప్పులు దొర్లినట్లు, అధికారుల తప్పిదానికి వార్డులోని ప్రజలు నిత్యం పరేషాన్ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వార్డులోని కొందరి పేర్లు ఇతర వార్డులో చేర్చడం, మరికొందరివి తొలగించడం జరిగిందని గుర్తు చేశారు. తమ ఓటు ఎక్కడుందో తెలియని అయోమయ స్థితిలోవార్డు ప్రజలు ఉన్నారన్నారు. దొర్లినతప్పులను సవరించుకునేందుకు మున్సి పల్‌కు ధరఖాస్తులు చేసుకోవాలని కమిషన్ సూచించినట్లు జాలాలుద్దీన్ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ

ఛలో ఖమ్మంను విజయవంతం చేద్దాం : జిల్లా కార్యదర్శి పవన్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: భారతకమ్యూనిస్టుపార్టీసీపీఐ100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో ఈనెల 18న 5లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి వేలాదిగా ప్రజలు, కమ్యూనిస్టు శ్రేణులు తరలి రావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో పార్టీ నాయకులతో కలిసిఆదివారంఛలోఖమ్మంవాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేకవిధానాలపైన పోరాటం చేస్తున్నఏకైకపార్టీసిపిఐ అన్నారు. కార్మిక,రైతు, మహిళా, విద్యార్థి,యువజన హక్కుల కోసం నిరంతరం సిపిఐ ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. దేశంలో ఫాసిస్టుబిజెపి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నారని అనే వారికి ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా పాలకులకు చూపిస్తామన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగసభవైపుయావత్ దేశం చూడబోతుందన్నారు. ఎర్ర చొక్కాలు, ఎర్రచీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్కబోతున్నామని హల్ కామ్రేడ్ ఛలో ఖమ్మంపేరుతో వేలాదిగా కదిలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ప్రతినిధులు కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్, బట్టు దయానందరెడ్డి, ఎడలవనేష్, అందెఅశోక్, కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్ధన్, పిల్లిరజిని, బన్సీలాల్, వారీష్, పిట్టవల్లి సుధాకర్, బోనగరిరూపేష్, శివలింగకృష్ణ, సుదర్శనచారి, అది రంగారెడ్డి, స్వర్గంరాజేశం, కర్ణాల చంద్రం, బంక రాజయ్యపాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ యధావిధిగా ఉంచడం సంతోషదాయకం

బొల్లారం, జనవరి4, ప్రభాతవార్త: ఐడిఏబొల్లారం పోలీస్ స్టేషన్ యధావిధిగా నిర్వహించడానికి అధికారులు అంగీకరించడం సంతోష దాయకమని మాజీ జెడ్పిటిసి కొలన్‌బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తాము నిర్వహించిన ధర్నాకు స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. 350 పరిశ్రమలు 70 వేల జనాభా 25 కాలనీలో ఉన్న బొల్లారానికి 40 ఏళ్లుగా పోలీస్ స్టేషన్ ఉందని అన్నారు. అనేక రకాల క్రైమ్ ఉండే బొల్లారంలో ఎట్టకేలకు పోలీస్ స్టేషన్ ఉండేందుకు అధికారులు అంగీకరించడం సంతోషదాయకమని తెలిపారు. ఇటీవల నిర్వహించిన నిరసన లో పాల్గొన్న ..జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు.. వి.వేణుపాల్ రెడ్డి, బి.సంధ్యజైపాల్ రెడ్డి, టి.సాయి కిరణ్ రెడ్డి, బి.శైలజపుండరికం, అ రూర్ బాలమణి రత్నం బీరప్పయాదవ్, మన్నేసతీష్‌ముదిరాజ్, వి,శ్రీకాంత్ యాదవ్, ప్రభునాయక్, మాజీ ఎంపీటీసీ యాదగిరి గౌడ్, నాయుడు , ప్రెసిడెంట్లు పార్టీనాయకులు కార్యకర్తలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్ చెరు: జనవరి 4 ప్రభాతవార్త పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని డివైన్ వర్డ్ సెంటర్ చర్చి ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభు కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు పాండు, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, చర్చి పాస్టర్ సిరిల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బిబిఎల్ హాస్పిటల్ సేవలు ప్రజలకు వరం

24 గంటల ఉచిత వైద్యం
తక్కువ ఖర్చుతో అన్ని రకాల పరీక్షలు

అన్నారంలో బిబిఎల్ హాస్పిటల్ దృశ్యం

గుమ్మడిదల జనవరి 4 ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులో ఉన్న బిబిఎల్ హాస్పిటల్, ప్రాంత ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య సేవలతో పాటు తక్కువ ఖర్చుకే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. బిబిఎల్ హాస్పిటల్‌లో సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు, షుగర్, బీపీ, ఇతర ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ వంటి నిర్ధారణ పరీక్షలను ఆధునిక పరికరాలతో నిర్వహిస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఎంబిబిఎస్, చికిత్సకు వైద్యులు, నిరంతరం అందుబాటులో ఉంటూ సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, వీరన్నగూడెం, అన్నారం తదితర గ్రామాల ప్రజలకు ఈ హాస్పిటల్ 24 గంటల పాటు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో లేదా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చికిత్స అందించడం ఈ హాస్పిటల్ ప్రత్యేకతగా నిలుస్తోంది. డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిరక్ష్యం చేయకుండా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని, ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు. అందుకే తాము తక్కువ వ్యయంతో అన్ని రకాల పరీక్షలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, ఎవరూ వైద్యం లేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బిబిఎల్ హాస్పిటల్ ద్వారా నిరంతరం సేవలు అందిస్తున్నామని డాక్టర్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాంత ప్రజల నుంచి బిబిఎల్ హాస్పిటల్ సేవలపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం వల్ల ఈ హాస్పిటల్ గుమ్మడిదల మున్సిపాలిటీలో ప్రజల నమ్మకాన్ని సంపాదించిందని స్థానికులు పేర్కొంటున్నారు.

: విహార యాత్రలో శివంపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

సమగ్రాభివృద్ధికి విహార యాత్రలు అవసరం

శివంపేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వేదశ్రీ

చౌటకూరు, జనవరి4, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను శనివారం పిఎంశ్రీ పథకం కింద హైద్రాబాద్‌లోని పలు చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను తిలిచేందుకు విహార యాత్రకు తరలివెళ్లారు. విహార యాత్రలో భాగంగా హైబ్రాడ్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్, శిల్పారాం, సెవన్ టూంబ్స్ తదిర చారిత్రక, సాంస్కృతిక, విద్యాప్రాదాన్యతకల్గిన ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. పాఠశాల పీఎంశ్రీ పథకం కింద ఎంపిక కావడంతో తరుచుగా విద్యార్థులకు మేదస్సుకు పదను పెట్టించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ పేర్కొన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో రకరకాల జంతువులు, పక్షులను, సర్పాలను, మృగాలను ప్రత్యకంగా వీక్షించి వాటి జీవన విధానం, ఆహారపు అలవాట్లు, నివాస ప్రాంతాలు, వన్యప్రాణి సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన పొందారన్నారు. విల్పారామంలో భారతీయ సంప్రదాయ హస్తకళలు, కళా నైపుణ్యాలు, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకున్నారన్నారు. సెవన్ టూంబ్స్‌ద్వారహైద్రాబాద్ చారిత్రక వైభవం, కుతుబ్ షాహీ వంశస్థుల కట్టడాలప్రాముఖ్యతనుతెలుసుకున్నారన్నారు. పిఎంశ్రీలక్ష్యాలకు అనుగుణంగా విద్యా విహార యాత్రతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని హెచ్ఎం వేదశ్రీ పేర్కొన్నారు.

ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

పటాన్‌చెరు: జనవరి4 ప్రభాతవార్త మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగాఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలునిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శ్రీధర్ చారి, చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్

జహీరాబాద్, జనవరి4, ప్రభాతవార్త: జహీరాబాద్ వీరశైవ లింగాయత్ సమాజ్ ఏర్పాటు చేసిన ఆంగ్ల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను జహీరాబాద్ పట్టణంలోని అనుభవ మండపంలో ఏర్పాటుచేసినకార్యక్రమంలోవీరశైవ లింగాయత్ సమాజ్ బాధ్యులతో కలిసి ఆదివారంతహసీల్దార్ పి దశరథ్ ఆవిష్కరించారు. లింగాయత్ సమాజ్ చేస్తున్న సమాజిక సేవలను ఈ సందర్భంగా తహసీల్దార్ దశరథ్ కొనియాడారు. సమాజాభివృద్దేలక్ష్యంగాసేవలు అందించాల్సిన అవసరంప్రతిఒక్కరిపైఉందనిగుర్తుచేశారు వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు శెట్కార్ రాజశేఖర్, రేకుళ్గి సుభాష్, బాధ్యులుబెండి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణి

మనూర్, జనవరి4, ప్రభాతవార్త: మండల కేంద్రమైనమనూర్‌లోని సాంఘిక సంక్షేమ వసతిగృహం విద్యార్థులకు వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డి దుప్పట్లు, మంకీ క్యాప్‌లు, ఎన్నులు, పెన్సిల్‌లు, పరీక్ష అట్టలను అందచేశారు. విద్యార్థులు క్రమశిక్షణ విద్య నుందుకోవాలని వార్డెన్ సూచించారు. ప్రభుత్వ అంద చేస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబోజి, విద్యార్థులు పాల్గొన్నారు.

పూజలు అందకున్న బోరంచ నల్లపోచమ్మ

మనూర్, జనవరి4, ప్రభాతవార్త: మండలపరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులతోనిత్యపూజలందుకుంటూభక్తులకొంగు బంగారంగా విరాజిల్లుతున్న బోరంచ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో గ్రామస్థులతో పటు పరిసర గ్రామాలు, ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకుని ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, ప్రవీణ్ స్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నల్లపోచమ్మకు ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజలు చేశారు. నారాయణఖేడ్ గురుకుల పాఠశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పాపారావు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటి చైర్మన్ మల్లయ్య ఆలయ సిబ్బంది శేఖర్, నర్వ పండరి సహకారంతో తగు చర్యలు తీసుకున్నారు.

కెసిఆర్‌పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 4 ప్రభాతవార్త: ఉనికికోసమే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తడ్రామా ఆడుతున్నారని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక విలేకరులతోమాట్లాడుతూ మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల ప్రజల పక్షాన గతంలో రేవంత్‌రెడ్డి దీక్ష చేశారని, ఇప్పుడు ముఖ్యమంత్రి అయినా వారి సమస్యలను పక్కన పెట్టడం సిగ్గుచేటన్నారు. గతంలో వర్గల్ ఇండస్ట్రియల్‌లో భూసేకరణలో కుర్చీ వేసుకొని కెసిఆర్ ప్రభుత్వంలో పది లక్షలు ఇస్తున్నారని, మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.60 లక్షలు ఇస్తామని ఇప్పటి కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహా గజ్వేల్ పర్యటనకు వచ్చినప్పుడు రైతులకు అండగా ఉంటామని చెప్పి అధికారం వచ్చి రెండు సంవత్సరాలైనా రైతులకు సరైన న్యాయం కల్పించలేదన్నారు.

60 ఏళ్ల కాంగ్రెస్, తెలుగుదేశం పాలనలో అభివృద్ధి శూన్యమని, అభివృద్ధికి చరిత్ర రాయాల్సి వస్తే గజ్వేల్‌కు కెసిఆర్ రాక ముందు వచ్చిన తర్వాత అని రాయాలి. గజ్వేల్ ప్రజల నీళ్ల కష్టాలు తీర్చింది కెసిఆర్ మాత్రమే అన్నారు. కెసిఆర్ ఫాంహౌస్ ముందు కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేయడం సిగ్గుచేటన్నారు. రెండు సంవత్సరాల కాలంలో గజ్వేల్ నియోజకవర్గానికి పైసా అభివృద్ధి చేయని వారు కెసిఆర్‌ను వ్యతిరేకిస్తారా అన్నారు.

గజ్వేల్ నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్డ్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌ది కాదా అన్నారు. రేవంత్‌రెడ్డి వద్ద మెప్పు కోసమే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తన అనుచరులతో హంగామా సృష్టిస్తున్నారని, ఎవరు ఎన్ని చేసినా కెసిఆర్ కాలి గోటికి సరిపోరని హెచ్చరించారు.

గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, పంగ మల్లేశం, జేజల వెంకటేశం, ఖాజా విరాసత్‌అలీ, జకియొద్దీన్, గోపాల్‌రెడ్డి, మర్కంటి కనకయ్య, బొగ్గుల చందు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, బొగ్గుల సురేష్, నర్సింగరావు, గోలి సంతోష్, పాల రమేష్‌గౌడ్, అహ్మద్ పాల్గొన్నారు.

సమసమాజ మార్పునకు సాహిత్యం అవసరం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి

రాచబాట పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సమసమాజ మార్పుకు సాహిత్యం అవసరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం కాల్వ రాజయ్య రచించిన రాచబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పండిత పామరులను అలరించేది పద్యమని పద్యాలు ప్రజలలో చైతన్యం తెస్తుందన్నారు. అవుసుల భానుప్రకాష్ మాట్లాడుతూ పద్యం అజరామరం వరకవి సిద్దప్ప వారసులుగా కాల్వ రాజయ్య రచనలు ఉన్నాయన్నారు. సమాజానికి దిశానిర్దేశం చేసేది కవులన్నారు. విశాలభావంతో రచనలు సాగాలన్నారు. గొర్రెకాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ పశువుల కాపరులుగా సాహిత్య సృజన చేసిన మహనీయకులు చరిత్రతో పాటుగా పల్లె అందాలలోని సాహిత్యాంశాలు తెలిపారు. అనంతరం రాచబాట పుస్తక రచయిత కాల్వ రాజయ్యను కార్యక్రమంలో ఘనంగా సత్కారించారు. ఇందులో కవులు, వివిధ పార్టీల నాయకులు, ఉంద్రాళ్ల రాజేశం, పిట్లదాసు, వామిండ్ల ఐలయ్య యాదవ్, ఐతాచంద్రయ్య, కొండిమల్లారెడ్డి, రాజమౌళి, ఎల్లంయాదవ్, బాలయ్య, అశోక్, గంగారాం, అంజయ్య, సరస్వతి రామశర్మ, వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, నరసింహరావు ,మల్లికార్జున్, చంద్రశేఖర్, రాజు, లక్ష్మయ్య, రాజ్‌కుమార్, బాలనర్సయ్య, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యం

నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, జనవరి4, ప్రభాతవార్త : పల్లెల్లో నిరుపేదల సొంత ఇంటి కల నిజం చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అనంతుల లక్ష్మీ నాగభూషణం ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేసి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంరేవంత్‌రెడ్డినాయకత్వంలోదుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు పని చేస్తుందన్నారు. రాష్ట్ర సర్కారు పేదల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడిద్దామన్నారు. అంతకు ముందు ఎల్లారెడ్డిపేట గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్‌గౌస్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తుక్కాపూర్ గ్రామానికి చెందిన లింగాల స్వామికి రూ.25 వేలు, కానుగల్ గ్రామానికి చెందిన బత్తుల యాదయ్యకు రూ.60 వేల సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఆత్మకమిటీ చైర్మన్ గాంధారి నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్‌చెరుకువిజయ్‌రెడ్డి(అమర్), సర్పంచ్‌లఫోరంఅధ్యక్షులు పిట్లసత్తయ్య, సర్పంచ్‌లుకనకయ్య, చిక్కుడు కళావతిస్వామి, గొడుగు జయమ్మ నర్సింలు, రాంపురంరమేష్, ఉపసర్పంచ్‌నూనెశ్యామల, బట్టిస్వామిగౌడ్, చిలువేరిరామిరెడ్డి, భూపాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, బ్రహ్మానందంరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటా

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్ధిపేట రూరల్, జనవరి 4, ప్రభాతవార్త : పద్మశాలి కష్టసుఖాలలో పాలుపంచుకొని అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరుహరీష్‌రావుఅన్నారు. హైదారాబాద్ కోకాపేటలోని తన స్వగృహంలో ఆదివారం సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు, పద్మశాలీల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ, నూలు సబ్సిడి చేనేత బీమా చేనేత మిత్రలాంటి పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచిందని గుర్తు చేశారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ పద్మశాలీలు సామాజికంగా రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. సిద్దిపేటలో చేనేత కార్మికుని విగ్రహం త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు బూర మల్లేశం, ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, కో–ఆర్డినేటర్ వంగర శ్రీశైలం పాల్గొన్నారు.

వేడుకగా గోదా రంగనాథ కళ్యా